# మంత్రి పొన్నం ప్రభాకర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన గౌడ, గోపా సంఘ నాయకులు



6లో

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

మంగళవారం | 6 | మే. 2025 | పేజీలు 7

# మంత్రుల పర్యటనకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**వివిధ అభివద్ధి పనులకు మంత్రుల శంకుస్థాపన కార్యక్రమాలు**

**గవర్నమెంట్ హాస్పిటల్, రఘునాధపాలెం వద్ద ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక మంత్రుల పర్యటనలో భాగంగా నిర్వహించే ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్, రఘునాధపాలెం వద్ద నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ ప్రదేశంను పరిశీలించారు. ప్రభుత్వ వైద్య కళాశాల శంకుస్థాపనకు రాష్ట్ర మంత్రులు విచ్చేయనున్నారని, అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. రాబోయే రోజుల్లో మెడికల్ విద్యార్థుల అవసరాల దృష్ట్యా నూతన వైద్య కళాశాల భవన నిర్మాణం కోసం రఘునాధపాలెం వద్ద భవన నిర్మాణ పనులకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, మంత్రులతో శంకుస్థాపనకు అన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. మంత్రుల పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, సభా స్థలి, సౌండ్ సిస్టం, ప్రజలకు సరిపడా కుర్చీలు, టెంట్, సభా వేదిక ప్రత్యేకంగా పరిశీలించి ఏర్పాటు చేయాలని కలెక్టర్

- మిగతా 4లో

# కార్పొరేట్ సెలూన్లను మూసివేయాలి

- నాయి బ్రాహ్మణులకు రుణాలు రాయితీలు కల్పించాలి
- కులవృత్తులను కాపాడాలి
- నాయి బ్రాహ్మణుల కు పేటెంట్ హక్కులు కల్పించాలి
- నాయి బ్రాహ్మణుల ప్రదర్శన
- అంబేద్కర్ కు వినతి పత్రం
- వినూత్నంగా కటింగ్ చేస్తూ నిరసన
- అసిస్టెంట్ కలెక్టర్‌కు వినతి పత్రం
- ధర్నా చౌక్ లో సభ

3 లో



# విజ్ఞానం రైతులకు అందించేందుకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**మార్కెట్ డిమాండ్ అనుగుణంగా సాగు చేస్తేనే రైతులకు మేలు**

**వ్యవసాయ అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యం**

**రఘునాథపాలెం మండలం రాంక్యాతండా రైతు వేదికలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యాక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్**

4 లో



# పాలేరు నియోజకవర్గంలో నేడు మంత్రి పొంగులేటి పర్యటన

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**కూసుమంచి, మే 5, (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ, పౌరసమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం కూసుమంచి మండలంలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని ప్రకటించారు. ముందుగా ఉదయం 10గంటలకు కూసుమంచి మండలం నేలపట్ల గ్రామంలో సీసీ రోడ్లకు శంఖుస్థాపన చేయనున్నారు. అనంతరం 10.30గంటలకు మల్లెపల్లి గ్రామం, 11గంటలకు జక్కేపల్లి ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేయనున్నారు. అనంతరం పాలేరు గ్రామంలో పాలేరు-అశ్వరావుపేట రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అక్కడ నుంచి నేరుగా కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్ఆర్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్ లో జరిగే పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమావేశానికి హాజరుకానున్నారు.


**ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీలో పర్యటన..**

కూసుమంచి మండలంలో పర్యటన అనంతరం సాయంత్రం 4.20గంటలకు ఖమ్మం రూరల్ మండలంలోని తల్లంపాడు గ్రామంలో సీసీ. రోడ్లకు శంకుస్థాపన చేయనున్న మంత్రి పొంగులేటి, అనంతరం ఏదిలా పురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అక్కడే లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి షాదిముభారక్ చెక్కులను పంపిణి చేయనున్నారు. అనంతరం సాయంత్రం 5.30గంటలకు ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, సాయంత్రం 6గంటలకు ఏదులాపురం మున్సిపాలిటీలోని కరుణగిరి వద్ద ట్రాఫిక్ సిగ్నల్, వీది లైట్ల ఏర్పాటుకు శంఖుస్థాపన చేయనున్నారు. కావునా వివిధ శాఖల చైర్మన్లు, డైరెక్టర్లు, అన్ని శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్దసంఖ్యలో హాజరుకావాలని కోరారు.

# అక్రమ వలసదారులను గుర్తించండి బీజేపీ

## అధికారులకు వినతి పత్రం అందించిన మండల బిజెపి నాయకులు

**సత్తుపల్లి, మే 5 (ప్రజా జ్యోతి) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మరియు జిల్లా పార్టీ ఆదేశాల మేరకు, సత్తుపల్లి మండల అధ్యక్షులు సాలి శివకృష్ణ ఆధ్వర్యంలో సత్తుపల్లి తహసిల్దార్, సీఐ కి అక్రమ వలసదారుల విషయమై వినతి పత్రం అందజేశారు. దేశంలో అక్రమ వలసదారులను గుర్తించి వారి వారి స్వదేశాలకు తిరిగి పంపుతున్న తరుణంలో, మండలంలో కూడా అనధికారికంగా నివసించే రోహింగ్యాలు, బంగ్లాదేశ్ పాకిస్తాన్ ల నుండి వలస వచ్చిన వారు ఉండే అవకాశం ఉందని, పోలీస్ మరియు రెవెన్యూ శాఖలు ప్రత్యేక దృష్టి సారించి కార్డెన్ సెర్చ్ లాంటివి నిర్వహించి, సరైన పత్రాలు లేని అక్రమ వలసదారులను గుర్తించి తిరిగి వారిని వారి వారి దేశాలకు పంపించాలని దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఈ తరహా సెర్చ్ జరుగుతుందని. వేల సంఖ్యలో అక్రమ వలసదారులు బయటకు వస్తున్నారని,స్థానికంగా కూడా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ రెవెన్యూ మరియు పోలీస్ శాఖకు ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించి అక్రమ వలసదారులను గుర్తించాలని వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జోనల్ గద్ద నరేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆచంట నాగ స్వామి, షేక్ రహంతుల్లా, పట్టణ అధ్యక్షులు బానోత్ విజయ్, చీకటి వసంతరావు, ఏబీవీపీ నాయకులు మందా శివ, యువ మోర్చా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఫార్మర్ రిజిస్ట్రేషన్ పోర్టల్‌తో రైతులకు సంక్షేమ పథకాలు

**సత్తుపల్లి, మే 5 (ప్రజా జ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం ద్వారా రైతులకు మంజూరు అయ్యే పథకాలు లబ్ధి చేకూరాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ పోర్టల్ లో ఖచ్చితంగా పేరు నమోదు అవ్వాలని ఏడిఏ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సందర్భంగా సత్తుపల్లి, కాకర్లపల్లి,కొత్తూరు, గంగారం గ్రామంలో గల రైతులతో సమావేశాలు ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సోమవారం నుండి ఈ పోర్టల్ నమోదు కార్యక్రమం ప్రారంభమ వుతుందని, 30 రోజులపాటు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు నమోదు చేసుకుంటారని, ది 1:1:2025 నాటికి రైతులు డిజిటల్ సైన్ అయి ఉండాలని, ఇలా అయిన రైతు తన ఆధార్, పాస్ పుస్తకం,ఆధార్ లింక్ అయిన ఫోన్ నెంబర్ వ్యవసాయ అధికారికి ఇచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాస్,ఏ ఈ ఓ లు నరేష్,అనూష,సాయి వాసంతి, రైతులు చల్లగుండ్ల నరసింహారావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# పాకిస్తానీలను బహిష్కరించాలి



**నేలకొండపల్లి, మే 5 ప్రజా జ్యోతి :** భారతదేశంలో అక్రమంగా నివస్తున్న పాకిస్తానీలను బహిష్కరించాలని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహశీల్దార్ వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....పాకిస్తాన్ మద్దతు ఆశ్రమం పొందిన ఉగ్రవాదులు కాశ్మీర్ లో పహాల్గామ్ లో క్రూరమైన దాడి కి పాల్పడి 26 మంది ప్రాణాలను తీశారని అన్నారు. ఉగ్రవాదుల చర్యను తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదులను ప్రోత్సాహించే సంస్థలు లేదా దేశాలను బహిష్కరించాలని కోరారు. వెంటనే పాకిస్తానీలను పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మన్నె కృష్ణారావు, దుర్గారావు, ఎలిగేటి నరసింహారావు, తొగాటి నాగచారి, కళ్యాణం నాగేశ్వరరావు, నాగసాయి. వెంకటేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరడానికి డిగ్రీ ఆన్ లైన్ సర్వీసెస్ తెలంగాణ , దోస్త్ ద్వారా తొలిదశ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభమైనదని ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా తెలిపారు.సోమవారంనాడు దోస్త్ ప్రవేశాల ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఈనెల 21 వరకు తొలి విడత రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని వెల్లడించారు.ఈనెల 10 నుంచి 22వరకు వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవచ్చని తెలిపారు.రిజిస్ట్రేషన్ సమయంలో విద్యార్థులు ఇంటర్ ద్వితీయ సంవత్సర హాల్ టికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, ఆధార్ కార్డు కు లింకైన ఫోన్ నెంబర్,టెన్త్,ఇంటర్ మెమోలు, 6నుంచి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్ల జిరాక్సులు, ఇంటర్ టీ.సి, ఆధార్ జిరాక్స్2 పాస్ పోర్ట్ ఫోటోలు, వెంట తెచ్చుకోవాలని తెలిపారు.ఇతర వివరాలకు తమ కళాశాల దోస్త్ సహాయ కేంద్రంతో పాటు, 9849841555, 9618896949 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఏ.ఎల్.ఎన్ శాస్త్రి,డా. బానోత్ రెడ్డి, దోస్త్ కోఆర్డినేటర్ డా.సలీం పాషా ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.సునంద, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా.రమాసత్యవతి, దోస్త్ టెక్నికల్ అసిస్టెంట్ ఈ.వేలాద్రి, వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# 6న ద్విచక్ర వాహనాల వేలం నిర్వహణ

## ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జి. జనార్ధన్ రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక డ్రగ్ డిస్పోజబుల్ కమిటీ, ఖమ్మం ఆధ్వర్యంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఖమ్మం-I, ఖమ్మం -II, సత్తుపల్లి లకు సంబంధించిన వివిధ గంజాయి/డ్రగ్స్ కేసులలో పట్టుబడిన (18) ద్విచక్ర వాహనాలను మే 6న ఉదయం 11.00 గంటలకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, ఖమ్మం-I, టీడీపీ ఆఫీస్ రోడ్, ఖమ్మం నందు "ఎక్కడ ఉంది అలాగే" పద్ధతిలో వేలం నిర్వహించనున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జి. జనార్ధన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఖమ్మం-Iనందు గల వాహనాలను పరిశీలించి వేలంలో ఈఎండి ధరావత్తు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనాలని, వేలంలో వాహనం పొందిన వారు మొత్తం డబ్బులు జి.ఎస్.టి.తో కలిపి చెల్లించాల్సి ఉంటుందని, వేలంలో వాహనం పొందని వారికి వేలం తర్వాత వారు కట్టిన ఈఎండి తిరిగి చెల్లించబడుతుందని, నిబంధనలకు సంబంధించి తుది నిర్ణయం డ్రగ్ డిస్పోజబుల్ కమిటీ, ఖమ్మం వారిదని డిప్యూటీ కమీషనర్ జి. జనార్ధన్ రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు.

# నేడు కూసుమంచిలో కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ సన్నాహక సమావేశం

## హాజరు కానున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మంజిల్లా పీసీసీ అబ్జర్వర్ నాయిని రాజేందర్ రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక కాంగ్రెస్ పార్టీ సంస్థగత నిర్మాణంపై పాలేరు నియోజకవర్గ సన్నాహక సమావేశం కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో నేడు మధ్యాహ్నం 12గంటలకు జరగనుంది. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా స్థానిక ఎమ్మెల్యే, తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, ఖమ్మంజిల్లా పీసీసీ అబ్జర్వర్ నాయిని రాజేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ హాజరవుతారని తెలిపారు. కావున ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మార్కెట్ కమిటీల, ఆత్మకమిటీ, సీడీసీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు అందరూ సకాలంలో హాజరుకావాలని దయాకర్ రెడ్డి కోరారు.

# కార్పొరేట్ సెలూన్లను మూసివేయాలి



**నాయి బ్రాహ్మణులకు రుణాలు రాయితీలు కల్పించాలి**

**కులవృత్తులను కాపాడాలి**

**నాయి బ్రాహ్మణుల కు పేటెంట్ హక్కులు కల్పించాలి**

**నాయి బ్రాహ్మణుల ప్రదర్శన**

**అంబేద్కర్ కు వినతి పత్రం**

**వినూత్నంగా కటింగ్ చేస్తూ నిరసన**

**అసిస్టెంట్ కలెక్టర్ కు వినతి పత్రం**

**ధర్నా చౌక్ లో సభ**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక తమ జీవనోపాధిని దెబ్బతీస్తున్న కార్పొరేట్ సెలూన్లను వెంటనే మూసివేయాలని, నాయి బ్రాహ్మణుల ను వృతి భివృద్ధి పరంగా రుణాలు, రాయితీలను అందజేయాలని, దెబ్బతింటున్నవృత్తులను కాపాడాలని కోరుతూ ఖమ్మం నగరంలో సోమవారం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించి, ధర్నా చౌక్ లో నిరసన సభ తలపెట్టారు. అంతకుముందు పెవెలియన్ గ్రౌండ్ నుండి జిల్లా పరిషత్ సెంటర్ వరకు పాదయాత్ర నిర్వహించి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణులు కార్పొరేట్ సెలూన్ ల వ్యవస్థకు వ్యతిరేకంగా కటింగ్ చేస్తూ వినూత్న నిరసన ప్రకటించారు. అనంతరం ధర్నా చౌక్‌లో జరిగిన నిరసన సభ ఆ సంఘం ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. తొలుత సంఘం అధ్యక్షులు ఎలమందల జగదీష్ నాయి మాట్లాడారు. వేలాది మంది నాయి బ్రాహ్మణులు శతాబ్దాల నుండి కులవృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారని, కార్పొరేట్ సెలూన్ల కారణంగా వారి జీవనోపాధి కోల్పోయే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. నాయి బ్రాహ్మణుల కులవృత్తి పై వారికే పేటెంట్ హక్కు కల్పించి , ప్రభుత్వాలు సహకరించాలని కోరారు. అదేవిధంగా వృత్తిదారులకు రుణాలు , రాయితీలు కల్పించాలి , పదిలక్షల రూపాయల మేరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడా పెట్టుబడి దారులు , కార్పొరేట్ సంస్థలు ఏర్పాటు చేస్తున్న సెలూన్ లను మూసి వేసేవరకు పోరాటం ఆగదని తెలిపారు. ధర్నాకు సిపిఐ , టిఆర్ఎస్ , బిజెపి , ప్రజా పంథామాస్ లైన్ వంటి పార్టీలతోపాటు వివిధ కుల ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొని , మద్దతు ప్రకటించారు. బిజెపి నుండి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల న్యాయమైన డిమాండ్లకు తమ పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని అన్నారు. వారి కులవృత్తిపై వారికే పేటెంట్ హక్కు ఉండే విధంగా తమ పార్టీ కృషి చేస్తుందని హామీని ఇచ్చారు. టిఆర్ఎస్ నాయకుడు మురళీకృష్ణ మాట్లాడుతూ మేడిన్ ఇండియా , మేకింగ్ ఇండియా అంటూ నినాదాలు ఇచ్చే పాలకులు నాయి బ్రాహ్మణుల కులవృత్తి దెబ్బ తినకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి తమ వంతు మద్దతు , సహకారం ఉంటుందన్నారు. సిపిఐ నాయకుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్పొరేట్ వ్యవస్థ సకల కుల వృత్తులను దెబ్బతీస్తుందని , కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా సంఘటిత పోరాటాలు చేయాలని తెలిపారు. ప్రజా పంథా మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల న్యాయమైన డిమాండ్లకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఏ సమయములోనైనా సంఘీభావం ప్రకటించడానికి సిద్ధంగా ఉంటామన్నారు. చాకలి ఎస్సీ సాధన కమిటీ అధ్యక్షురాలు కొత్ కుండ్ల శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు మరి ఎలాంటి వృత్తి పన్నులు లేని కారణంగానే అగ్రవర్ణాలు సైతం నాయి బ్రాహ్మణ కులవృత్తిపై దృష్టి సారించి , కార్పొరేట్ స్థాయి సెలూన్లను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. కార్పొరేట్ సెలూన్లను మూసివేయాలి అంటే మనం ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కులవృత్తుల ఫెడరేషన్లకు నిధులు ఇచ్చి ఆయన వృత్తులపై ఆధారపడ్డ నిరుపేద వర్గాలను ఆదుకోవాలని కోరారు. ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు ముదిరాజ్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా నాయి బ్రాహ్మణులు సమస్యల సాధన కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. బూర్జువా పార్టీలు , బూర్జువ సంఘాలు మన సమస్యలు పరిష్కరించవని గమనించాలన్నారు. లంబాడి హక్కుల పోరాట సమితి బి నంగారా బేరి రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు బద్రు నాయక్ మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో నేపథ్యంలో అన్ని రకాల కుల వృత్తులు దెబ్బ తిన్నాయని , మిగిలిన వృత్తుల పరిరక్షణకు కుల ప్రజా సంఘాలతో పాటు ప్రతి ఒక్కరూ సంఘటితం కావాల్సిన అవసరం ఉందన్నారు. మహబూబాబాద్ కుహటొెందిన నాయి బ్రాహ్మణ సంఘం నాయకుడు డాక్టర్ దయానంద్ మాట్లాడుతూ దిశా నిర్దేశం చేసే ఖమ్మం నుండి ఇలాంటి ఉద్యమం మొదలుకావటం అభినందనీయమని, దీనిని రాష్ట్రస్థాయిలో విస్తరింప చేయాల్సిన అవసరం ఉందన్నారు. తొలుత నాయి బ్రాహ్మణుల కులదైవం ధన్వంతరికి పూలమాలలు వేసి, ప్రార్ధన చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అసిస్టెంట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి నాయి బ్రాహ్మణుల డిమాండ్ల తో రూపొందించిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆయా పార్టీలు, ఆయా సంఘాల నాయకులు డాక్టర్ శీలం పాపారావు, సన్నే ఉదయ ప్రతాప్, ఆవుల అశోక్, సామాజికవేత్త కొత్తపల్లి రవి (హైదరాబాద్) జిల్లా నాయకులు నగర నాయకులు మండల నాయకులు సంఘ సభ్యులు , తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఒక్క రేషన్ కార్డు కూడ ఇవ్వలేని మీరా మాట్లాడేది

**రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**

**నేలకొండపల్లి, మే 5 ప్రజా జ్యోతి :** బీఆర్ఎస్ పదేళ్ల పాటు అసమర్ధత పాలన సాగించిందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. మండలం లోని కోరట్లగూడెం లో కాంగ్రెస్ సేవా దళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చులకూరి నాగరాజు నివాసంలో సన్న బియ్యం తో అందరితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. అభివృద్ధి సంక్షేమం దృష్టిలో ఉంచుకుని ప్రజాపాలన నడుస్తుందని అన్నారు. పదేళ్ల పాటు అసమర్ధత పాలన సాగించిన బీఆర్ఎస్ విమర్శించటం హాస్యస్పదంగా ఉందని అన్నారు. ఇప్పుడు ఉన్నది పేదల ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు చేస్తుందని అన్నారు. ఆర్ధిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, కేంద్రం సహకరించ చకపోయిన కోట్లాది రూపాయాలతో అభివృద్ధి చేస్తున్నా మని అన్నారు. కోటి మందికి సన్న బియ్యం ఇస్తున్నా మని అన్నారు. రేషన్కార్డులను త్వరలోనే అందిస్తామని అన్నారు. గత ప్రభుత్వం కు కనువిప్పు కలిగేలా ఇంది రమ్మ పాలన ఉంటుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్ర సాద్ మాట్లాడారు...ఎన్నికలలో చెప్పిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ఆరోపణలను తిప్పికొట్టాలని సూచించారు. 16 నెలలోనే అనితర సాధ్యమైన పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రాయల నాగేశ్వరరావు జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ విలేకర్ల సమావేశంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కొడాలి గోవిం దరావు, జెర్రిపోతుల అంజిని, యడవల్లి నాగరాజు, హనుమంతరావు, జెర్రిపోతుల సత్యనారాయణ, మార్తి కోటి, గట్టిగుండ్ల విజయ్, కడియాల నరేష్, కణతాల లీలావతి తదితరులు పాల్గొన్నారు



# రోగులకు పాలు, పండ్లు, బ్రేడ్ పంపిణి

**నేలకొండపల్లి, మే 5 ప్రజా జ్యోతి :** రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు జన్మదిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని ఆధ్వర్యంలో ప్రభుత్వ హస్పిటల్ లో నిర్వహించారు. సోమవారం స్థానిక హాస్పిటల్ లో రోగులకు పండ్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ లు వెంకన్న, రాయపూడి నవీన్, నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, బచ్చులకూరి నాగరాజు, లక్కం ఏడుకొండలు, గట్టికుండ్ల



విజయ్, కడియా నరేష్, గొలుసు పవన్, మల్లయ్య, కొడిరెక్క వినోద్, అనంతు సత్యనారాయణ, ముక్కంటి, సాయినవీన్ తదితరులు . పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుడికి ఎంపీ వద్దిరాజు పరామర్శ

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ నాయకుడు చెంగలి నర్సింహారావును పరామర్శించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం వెంగన్న పాలెంకు చెందిన నర్సింహారావు అస్వస్థతకు గురైనట్టు తెలుసుకున్న ఎంపీ రవిచంద్ర నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించి మెరుగైన చికిత్స అందించాల్సిందిగా డైరెక్టర్ డాక్టర్ బీర ప్పకు సిఫార్సు చేశారు. బీరప్ప ఆదేశానుసారం నిపుణు లైన వైద్యులు నర్సింహారావుకు మెరుగైన సేవలందిం చారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు సోమవారం మధ్యాహ్నం బీఆర్ఎస్ నాయకులు దిండిగాల రాజేందర్, సంజీవ్ నాయక్, గిరిబాబు, ఆవుల రామారావు తదితరులతో కలిసి ఆస్పత్రికి వెళ్లి



నర్సింహారావు, ఆయన భార్య నాగమణి, కూతురు నాగశైలును పరామర్శించారు, ఆయన త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎంపీ వద్దిరాజుతో కలిసి హైకోర్టు న్యాయవాది ఊసా రఘు, జర్నలిస్ట్ బాపట్ల మురళి తదితరులు నర్సింహారావును పరామర్శించారు.

# విజ్ఞానం రైతులకు అందించేందుకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక విజ్ఞానం రైతులకు అందించేందుకు ప్రభుత్వం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యాక్రమాన్ని అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలం రాంక్యాతండా రైతు వేదికలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యాక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆహార సంక్షోభం నుంచి బయటపడేందుకు మనం హరిత విప్లవం ప్రారంభించామని, నేడు మనం మనకు కావాల్సిన ఆహార ఉత్పత్తుల తయారీలో స్వావలంభన సాధించామని అన్నారు. నేడు రైతులకు దిగుబడి పెరిగినా లాభసాటి కావడం లేదని, రసాయనాల వాడకం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. దేశంలో ఉన్న విజ్ఞానం రైతుల దగ్గరకు తీసుకొని వచ్చేందుకు ప్రభుత్వం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. మన నేల రకం, స్వభావం అనుగుణంగా ఎరువులు, రసాయనాల అవసరం మేరకు మాత్రమే వాడాలని కలెక్టర్ తెలిపారు. మనం పంట వేసే ముందు ఎరువులు, రసాయనాలు ఎంత వేయాలో తెలుసుకొని అంతే వేయాలని అన్నారు. మన దగ్గర ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటలను సాగు చేయాలని అన్నారు. రైతులు పంటల మార్పిడి విధానం అమలు చేయాలని అన్నారు. చిన్న, సన్నకారు రైతులు కాకుండా 5 ఎకరాల, 10 ఎకరాలు ఉన్న రైతులు ముందుకు వచ్చి వారికున్న కొన్ని ఎకరాలలో ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని అన్నారు. ఒక రైతుకు మరో రైతును చూసి మాత్రమే నమ్మకం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో 7 లక్షల ఎకరాల పంట పొలాలు ఉంటే నేడు వరి, పత్తి,మొక్కజొన్న 3 పంటలు 90 శాతానికి పైగా భూముల్లో రైతులు సాగు చేస్తున్నారని అన్నారు. గతంలో ఉన్న పప్పు దినుసులు, మిర్చి, కూరగాయలు, పండ్ల సాగు ఉండేదని అన్నారు. మార్కెట్ లో ఉన్న డిమాండ్ అనుగుణంగా పంటలను సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. కార్బైడ్ రహిత మామిడి పండిస్తే డిమాండ్ ఉందని గమనించి రైతు ఆ దిశగా సాగు చేస్తే త్వరగా మంచి విలువతో అమ్ముకోవచ్చని అన్నారు. రైతులకు లాభం పెరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. ఖమ్మం నగరంలో ప్రత్యేకంగా మామిడి పండ్ల విక్రయానికి తాత్కాలిక మార్కెట్ ఏర్పాటు చేశామని అన్నారు. దళారులు లేకుండా రైతులు నేరుగా ప్రజలకు అమ్ముకునేలా వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రైతులు ఒకసారి చర్చించుకొని మంచి ప్రయత్నం చేయాలని, ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు. అనంతరం మండలంలో నూతన సాగును ప్రోత్సహిస్తున్న రైతులను కలెక్టర్ సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, వైరా కేవీకే శాస్త్రవేత్తలు రవికుమార్, ఖమ్మం అర్బన్ ఏడిఏ కొంగర వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి, ఎంపీడివో అశోక్ కుమార్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, మంచుకొండ సొసైటీ అధ్యక్షులు మందడపు సుధాకర్, ఖమ్మం డివిజన్ ఆత్మ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, రఘునాధపాలెం సొసైటీ అధ్యక్షులు తాతా రాఘురాం, డివిజన్ ఉద్యానవనాధికారి నగేష్, ప్రతిభ వేదవ్యాస్, శివ, వేంకటేష్, గ్రామ సెక్రెటరీ లాలయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ తో నిరుపేదలకు ఊరట

### ఖమ్మంరూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ లబ్ధిదారుల చెక్కుల పంపిణీలో దయాకర్ రెడ్డి,మద్దినేని స్వర్ణ కుమారి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** సీఎం రిలీఫ్ ఫండ్ తో నిరుపేదలకు ఎంతో ఊరట కలుగుతోందని, అనారోగ్యంతో సతమతమవుతూ వైద్యం చేయించుకోవటానికి ఇబ్బంది పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూత కలుగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని స్వర్ణ కుమారి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగింది. 113మంది లబ్దిదారులకు సుమారు రూ. 40లక్షల విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి సిఫార సుతో నియోజకవర్గానికి చెందిన అనేక మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదా రులకు అనతి కాలంలోనే చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయన నేతృత్వంలో పాలేరు నియోజకవర్గం కొత్త పుంతలు తొక్కుందని అభివర్ణించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు కావాల్సిన సౌకర్యాలను సమకూర్చేందుకు మంత్రి పొంగులేటి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే దాదాపుగా అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుతో పాటు విద్యుత్ సమస్య లేకుండా చూడటం, చెక్ డ్యాంలను ఏర్పాటు చేయించడం మొదలగు అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు.



# విద్య అవకాశాలను సద్వినియోగం చేసుకొని గొప్ప స్థాయికి ఎదగాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### బాలలసదనం అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజాజ్యోతి) :** స్థానిక విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ బాలలసదనం ను సందర్శించారు. ప్రభుత్వ విద్యలో వివిధ తరగతుల పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన బాలల సదనం పిల్లలను కలెక్టర్ అభినందించారు. మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని, అన్ని రంగాలలో గొప్ప స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. చిన్న వయస్సులోనే పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ఒక్కో మెట్టు ఎక్కుతూ, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు సమ్మర్ విడిదికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బాలల సదనం సుందరీకరణ పనులను కలెక్టర్ పరిశీలించారు. భవనాలకు వాల్ పెయింటింగ్, స్థలం చదును, శిథిలమైన గదుల తొలగింపు వలన సువిశాలమైన ప్లే గ్రౌండ్ రావడంతో ఏర్పాటు చేసిన షటిల్ కోర్టులను పరిశీలించారు. భవనాలకు పిల్లల మనస్సు ప్రశాంతంగా ఉండే చిత్రాలను చిత్రికరించాలని, ఏసీ పనులను, మొక్కల పెంపు, గ్రీనరి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, మున్సిపల్ ఇఇ కృష్ణ లాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)




అధికారులను ఆదేశించారు. మంత్రుల పర్యటన నేపథ్యంలో అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. మంత్రులు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శిస్తారని తర్వాత ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నూతన భవనాలకు శంకుస్థాపన పూర్తిచేసిన తర్వాత కలెక్టరేట్ లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని సంబంధిత అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆదేశించారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని జిల్లా కలెక్టర్, ఆదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ ఆగస్త్య లతో కలిసి తనిఖీ చేశారు. ప్రధాన ఆస్పత్రిలోని క్యాజువాలిటి, వెయిటింగ్ హాల్, ల్యాబ్, డయాగ్నొస్టిక్ సెంటర్, దోబీ మిషనరీస్, ఎంపిహెచ్ డబ్ల్యు. ట్రైనింగ్ సెంటర్, మెడికల్ కళాశాల బాలుర వసతిగృహం, ఎంసిహెచ్, యునాని, ఆయుర్వేద వైద్యశాల, ఓపి, మార్చురీ పక్కనున్న ఖాళీ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. దవాఖానకు వచ్చే వాహనాల పార్కింగ్, హాస్పిటల్ ప్రధాన గేట్, బయట వాహనాల రద్దీ నియంత్రణ, ప్రధాన మార్గం విషయమై కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని అన్నారు. మంత్రుల పర్యటన సందర్భంగా ఆసుపత్రికి కావాల్సిన వైద్య పరికరాలు, సౌకర్యాలు, నిర్వహణ గురించి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఆసుపత్రిలో నిర్వహణ పక్కాగా ఉండాలని తెలిపారు. టూ వీలర్, కార్లు పార్కింగ్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. పార్కింగ్ కు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులు వైద్యం నిమిత్తం ఏ విభాగం ఎక్కడ ఉంటుందో తెలిసేలా సూచికలు ప్రదర్శించాలని అన్నారు. టాయిలెట్ మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రాజేశ్వర రావు, సహాయ మున్సిపల్ కమీషనర్ షఫీయుల్లా, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్ కుమార్, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ఎస్సై కు వినతిపత్రం అందించిన బిజెపి నాయకులు

**తల్లాడ, మే 5 (ప్రజా జ్యోతి న్యూస్) :** భారతీయ జనతాపార్టీ తల్లాడ మండల శాఖ మండల అధ్యక్షులు చల్లా నాగులు అధ్వర్యంలో రాష్ట్ర పార్టీ, జిల్లా పార్టీ అధ్యక్షులు వారి ఆదేశానుసారం మండల పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నివాసం వుంటున్న రోహింగ్యాలనులి పాకిస్తానీ, బంగ్లాదేశ్ దేశస్తులు) లను గుర్తించి దేశ భద్రత దృష్ట్యా వారిని తక్షణమే దేశం విడిచి వెళ్లేలా చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల తహసీల్దార్ కి, పోలీస్ అధికారి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాయల రమేష్, గొల్లమండల్ నరేష్, సంగీతం సాయి చంద్, చల్ల రాము, పులి వెంకటేశ్వర్లు, రామారావు, మలేదు వెంకటయ్య, వేము అశోక్ పాల్గొన్నారు.



## విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం



**రఘునాథపాలెం, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఖమ్మం జిల్లా రఘునాథపాలెం సబ్‌డివిజన్ పరిధిలో విద్యుత్ భద్రత వారోత్సవాలు పురస్కరించుకొని ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యుత్ శాఖ ఉద్యోగులందరిలో భద్రతా ప్రమాణాలపై అవగాహన పెంపొందించేందుకు ఉద్దేశించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డి.ఈ. (టెక్నికల్) ఖమ్మం వి.సి.హెచ్. బాబూరావు, ఏ.డి.ఈ. రఘునాథపాలెం ఎం. సంజీవ కుమార్, ఏ.ఈ. (టెక్నికల్) ఎన్. శ్రీనివాసరావు, ఏ.ఈ. రఘునాథపాలెం జే. శంకర్, ఏ.ఈ. మంచుకొండ పి. సతీష్, మెడికల్ ఆఫీసర్ యన్ బాలకృష్ణ, సబ్ ఇంజనీర్లు మరియు ఓ అండ్ ఎం సిబ్బంది. ఈ కార్యక్రమంలో విద్యుత్ ప్రమాదాల నివారణ, వ్యక్తిగత భద్రతా పరికరాల వాడకం, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై విశేషంగా చర్చించబడింది. మెడికల్ ఆఫీసర్ యన్ బాలకృష్ణ "సిపిర్" (Cardiopulmonary Resuscitation) గురించి వివరంగా తెలియజేశారు. అటు తరువాత సిబ్బందితో కలిసి ప్రత్యక్షంగా సిపిర్ ప్రాక్టీస్ నిర్వహించి, ఎమర్జెన్సీ సమయంలో స్పందన ఎలా ఉండాలనే దానిపై శిక్షణ ఇచ్చారు. అధికారులంతా తమ అనుభవాలు పంచుకుంటూ, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. వెన్యూ: రఘునాథపాలెం సబ్‌డివిజన్ కార్యాలయం ఇది విద్యుత్ శాఖ ఉద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిన కార్యక్రమమైంది. ఈ తరహా కార్యక్రమాలు ఉద్యోగులలో భద్రతపై మరింత అవగాహన కల్పిస్తాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ గా మోడల్ స్కూల్ అధ్యాపకుడు

**పెనుబల్లి, మే 05, (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలం టేకులపల్లి మోడల్ స్కూల్ లో తెలుగు అధ్యాపకుడు గా పనిచేస్తున్న పరచా వెంకటేశ్వర్లును ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ తమ సర్టిఫైడ్ ట్రైనర్ గా గుర్తిస్తూ సర్టిఫికెట్ జారీ చేసింది. విద్యార్థుల్లో కెరీర్ గైడెన్స్, యువతలో పర్సనాలిటీ మేనేజ్మెంట్ మరియు లైఫ్ స్కిల్స్, వయోజనుల్లో వృత్తిపరమైన వ్యక్తిగతమైన సమస్యలను ఆటంకాలను అధిగమించడానికి వీరి సేవలను వినియోగించుకునేటట్లు అర్హత కల్పించింది. నెల రోజులపాటు పైన తెలిపిన అంశాలలో శిక్షణ ఇచ్చి 98 శాతం స్కిల్ అచీవర్ గా గుర్తించామని పేర్కొంటూ ఆదివారం ఖమ్మంలో జరిగిన రీజియన్ త్రీ ట్రైనర్స్ క్యాంపులో అవార్డు ప్రధానం చేయడం జరిగింది. వివిధ సంస్థలు, వ్యక్తులు వీరి సేవలను ఉపయోగించుకొని ఉత్తమ జాతీయవాదులుగా స్కిల్డ్ పర్సన్స్ గా పెంపొందాలని కోరుకున్నారు.



# అకుంఠిత దీక్షతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక విద్యార్థులు ఉన్నతంగా ఆలోచించి, అకుంఠిత దీక్షతో, విద్యతో పాటు అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఇటీవల పదో తరగతి పరీక్షా ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకింగ్ లు సాధించిన విద్యార్థినులతో జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కాసేపు ముచ్చటించారు. భవిష్యత్‌లో మీరు ఏమి కావాలనుకుంటున్నారని జిల్లా కలెక్టర్ వారి మాటల్లోనే అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మీరు ఎంతగానో శ్రమ చేస్తే కానీ ఈ స్థాయికి రావడం జరిగిందని, ప్రస్తుతం విద్యలో వెనుకబడిన విద్యార్థులకు విద్యా మెళకువలను నేర్పుతూ ఐదుగురు విద్యార్థులను చైతన్యవంతులను చేసి మరల తన వద్దకు వచ్చి ఆ ఐదుగురిని స్టూడెంట్స్ ను తనకు చూపాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజను మీరు ఆదర్శంగా తీసుకొని విద్యా రంగంలో మరింత ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ సూచించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడేందుకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థలో తాము సభ్యత్వం పొందామని, తమను విష్ చేయండి... బ్లెస్ చేయండి... గైడ్ చేయండి... మీరే... మాకు.. రోల్ మోడల్... అంటూ... జిల్లా కలెక్టర్ తో విద్యార్థులు సంభాషించారు. ఏ రంగంలో నైనా కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటేనే సాధ్యమవుతుందని, మీరు కన్న కలలను సాకారం చేసుకునేందుకు శ్రమించాలని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ముగ్గురు టాపర్స్ భువన శ్రీ, శిరీష, శ్రీజలను శాలువాతో సత్కరించి వారిని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ, రాజ్యాంగ పరిరక్షణ వేదిక బాధ్యులు డాక్టర్ నజీర్, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# సహజ సిద్ధమైన మామిడి పండ్లను విక్రయించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### కొనుగోలుదారులకు కార్భైరహిత మామిడి పండ్లను అందించాలి

### ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ లోని మామిడి పండ్ల స్టాల్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక రైతులు, వినియోగదారులు మామిడి పండ్ల మార్కెట్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం నగరం లోని పెవిలియన్ గ్రౌండ్ లో కార్బైడ్ రహిత మామిడి పండ్ల మేళా స్టాల్‌ను జిల్లా సందర్శించారు. స్టాల్ లో ఉంచిన పలు రకాల మామిడి పండ్లను పరిశీలించారు. స్టాల్ నిర్వాకులు బాణోత్ లక్ష్మణ్ నాయక్‌తో కలెక్టర్ ముచ్చటించారు. గత 13 సంవత్సరాలుగా మామిడి పండ్లను నేరుగా అమ్ముతున్నానని, ముందుగా ఒకడిగా మొదలు పెట్టి నేను 10 మందికి పని కల్పించి వ్యాపారం చేస్తున్నానని తెలిపారు. ప్రజల నమ్మకం తో కార్బైడ్ రహిత పండ్లలను విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ పలు రకాల మామి పండ్లలను అమ్మడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ చొరవతో ప్రత్యేకంగా రోటరీనగర్ లో మామిడి పండ్ల మార్కెట్ రావడం తో అక్కడ కూడా ఒక స్టాల్ ఏర్పాటు చేశామని రైతు లక్ష్మణ్ నాయక్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి ఖమ్మం నగరం రోటరీ నగర్ లోని వీధి వ్యాపారుల ప్రాంగణంలో 30 పైగా స్టాళ్లతో మామిడి పండ్ల మార్కెట్ ను నూతనంగా ఏర్పాటు చేశామని, స్టాల్ లలో రైతులు పండ్ల అమ్మకం చేపట్టారని, రైతులు ఎక్కువ సంఖ్యలో విచ్చేసి మొత్తం స్టాల్ లు నిండుగా పండ్ల వ్యాపారం జరిగేలా చూస్తున్నమని తెలిపారు. ఖమ్మం పరిసర మండలాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి మామిడి రైతులు ఇక్కడికి విచ్చేసి పండ్లు విక్రయించుకుంటారని కలెక్టర్ తెలిపారు. రైతులకు, వినియోగదారులకు ఉపయోగపడే విధంగా మార్కెట్ అందుబాటులోకి వచ్చిందని, దళారులు లేకపోవడంతో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని, వినియోగదారులకు సహజ సిద్ధంగా పండించిన కార్బైడ్ రహిత మామిడి పండ్లు అందేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. మామిడి పండ్ల మార్కెట్ మాత్రమే కాకుండా మామిడి సీజన్ ముగిసిన తర్వాత వివిధ సీజన్లలో వచ్చే ప్రత్యేకమైన పండ్లు జామ, సీతాఫలం, బొప్పాయి వంటివి రైతులు నేరుగా వచ్చి ఇక్కడ విక్రయించేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి. మధుసూదన్, హార్టికల్చర్ అధికారిణి అనితశ్రీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు ఐడీ కార్డు

### జిల్లా వ్యవసాయ శాఖాధికారి డి.పుల్లయ్య



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఫార్మర్ ఐడీ' ప్రాజెక్టు అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు గుర్తింపు సంఖ్యను కేటాయించ నున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖాధికారి డి. పుల్లయ్య తెలిపారు. సోమవారం ఖమ్మం జిల్లా, రఘునాధపాలెం మండలం, వి వెంకటాయపాలెం క్లస్టర్ లో రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టు క్రింద ప్రతి రైతుకు 11 నంబర్ల యూనిక్ ఐడీ కేటాయించి, వారికి ఉన్న భూమి రకం, సాగు, వ్యక్తిగత వివరాలను డిజిటల్ రూపంలో ప్రభుత్వం నమోదు చేయనుందన్నారు. మే 5 నుంచి జూన్ 5 వరకు నెలరోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అమలవుతున్న ఈ పథకం ద్వారా వ్యవసాయ రంగంలో డిజిటల్ విప్లవం రానుందని ఆయన అన్నారు. ఫార్మర్ ఐడీ అనేది రైతులకు అందించే డిజిటల్ గుర్తింపు కార్డు అని దీనిని ఆధార్ కార్డుతో లింక్ చేయనున్నట్లు తెలిపారు . ఈ 11 అంకెల ఐడీలో రైతు పేరు. ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, పట్టాదారు పాస్ బుక్ వివరాలు, భూమి రకం(ఎర్ర నేల, నల్ల నేల, తరి, మెట్ట), సర్వే నెంబర్లు, సాగు చేసిన పంటలు.. పూర్తి సమాచారం నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ ఐడీద్వారా రైతు సాగు వివరాల చిట్టా అంతా ఒకే క్లిక్ తో తెలుసుకోవచ్చు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కిసాన్ సమ్మాన్ నిధి, సాయిల్ హెల్త్ కార్డు, ఫసల్ బీమా యోజన వంటి పథకాలకు ఇది తప్పనిసరి కానుందన్నారు. రైతులు విధిగా ఏఈఓ ల వద్దకు వచ్చి ఆధార్ తో పాటు లింక్ అయిన ఫోన్ నెంబర్ వివరాలతో వచ్చి నమోదు చేయించుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వెంకటాయపాలెం క్లస్టర్ లో జరుగుతున్న రైతు నమోదు కార్యక్రమమును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ బాలబత్తుల శిరిణ్మయి, రైతులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన గౌడ, గోపా సంఘ నాయకులు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** సోమవారం ఉదయం హైదరాబాదులో రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ని ఖమ్మం జిల్లా గౌడ, గోపా సంఘాల తరఫున బాలసాని లక్ష్మీనారాయణ మాజీ ఎమ్మెల్సీ,పల్లె లక్ష్మణ్ రావు గౌడ్,రాష్ట్ర హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా ఖమ్మం జిల్లా గౌడ, గోపా నాయకులు కలుసుకోవడం జరిగింది. ఖమ్మం జిల్లా ఖమ్మం లో గౌడ కమ్యూనిటీ హాలు నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమంపై మంత్రి తో చర్చించనైనది. మంత్రి గౌడ కమ్యూనిటీ నిర్మాణానికి తాను భాద్యత తీసుకుంటానని దానికి కావలసిన ఆర్దిక సహాయం అనేది నా బాధ్యత దానికి సంబంధించిన డబ్బులు మొత్తము రెండు కోట్ల అయినా కూడా నేను మీకు ప్రభుత్వం తరపున ఇప్పిస్తాను .మీరు జిల్లాలో గౌడలు అందరూ ఐక్యతగా ఉండి నిర్మాణ బాధ్యతను ముందుకు తీసుకుపోయే విధంగా కృషి చేయాలని అన్నారు .అమౌంట్ పరంగా మొత్తం కూడా నేను చూసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి కి ఖమ్మం జిల్లా గోపా సంఘం తరఫున గౌడ సంఘం తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో



తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కోశాధికారి వంగ రవిశంకర్ గౌడ్ ,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అనురాధ గౌడ్,తెలంగాణ గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తి నెహ్రూ గౌడ్ ,ప్రధాన కార్యదర్శి మార్కం లింగయ్య గౌడ్ ,కోశాధికారి అంబాల వెంకటేశ్వర్లు గౌడ్ ,గోపా అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్ ,ప్రధాన కార్యదర్శి బొలగాని శ్రీనివాసరావు ,కోశాధికారి గండు యాదగిరి గౌడ్ ,గోపా ముఖ్య సలహాదారులు గుడిద శ్రీనివాస్ గౌడ్ ,బాలాజీ రియల్ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి గౌడ్ ,ఖమ్మం జిల్లా తెలంగాణ గౌడ సంఘం ముఖ్యఅసలహాదారులు డాక్టర్ యడవల్లి సైదులు



గౌడ్,అంబాల వెంకటనారాయణ గౌడ్,అమరగాని వెంకన్న గౌడ్ ,బోడపట్ల వెంకన్న గౌడ్,ఊడుగు శ్రీనివాసరావు గౌడ్ ,పోతగాని కృష్ణారావు గౌడ్ ,బోయినపల్లి లక్ష్మణ్ గౌడ్, సంపేట వెంకటేశ్వర్లు గౌడ్,బండి నాగేశ్వరరావు గౌడ్,గోపా సంఘం నాయకులు సింగం జనార్ధన గౌడ్,పోతగాని వెంకన్న గౌడ్,ఊడుగు రమేష్ గౌడ్,మడికంటి బాలకృష్ణ గౌడ్,సూరాంజనేయులు గౌడ్ ,తోడేటి దుర్గాప్రసాద్ బెల్లంకొండ శరత్ ,గడ్డం శ్రీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు గుర్తింపు కార్డు కోసం నమోదు చేసుకోవాలి

### కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకు సరిత

**కూసుమంచి, మే 5, (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలంలోని అన్ని వ్యవసాయ క్లస్టర్లలో ఫార్మర్ రిజిస్ట్రీ అను కార్యక్రమం ప్రారంభమైంది. మండలంలోని నాయకన్ గూడెం, కూసుమంచి ,పాలేరు, పోచారం, జక్కేపల్లి ,నేలపట్ల, జీళ్లచెరువు, చేగొమ్మ గ్రామాలలో సోమవారం ఈ కార్యక్రమం మొదలైంది. కూసుమంచి రైతు వేదికలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు, రైతు గుర్తింపు కార్డు కొరకు నమోదు చేసుకోవాలని , భవిష్యత్తులో అన్ని కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఈ గుర్తింపు సంఖ్యను మాత్రమే ప్రామాణికంగా తీసుకుంటారని తెలిపారు. ఈ ప్రక్రియ ఏఈఓ ద్వారా అన్ని గ్రామాలలో నిర్వహించబడుతుందని కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి మాట్లాడుతూ పచ్చి రొట్టె ఎరువుల ప్రాముఖ్యత, వేసవి దిక్కులు చేసుకోవడం వల్ల కలిగే లాభాలు, భూసార పరీక్షల ఆవశ్యకత, విత్తనాలు కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. కొద్ది రోజులలో వానాకాలం సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో గ్రామాలలో ఎవరైనా అనుమతి లేకుండా విత్తనాలు విక్రయించినట్టు తెలిస్తే వ్యవసాయ శాఖ వారికి సమాచారం



అందించాలని, అటువంటి వారి వద్ద ఎట్టి పరిస్థితుల్లోనూ విత్తనాలను కొనుగోలు చేయరాదని సూచించారు. అనంతరం కూసుమంచి రైతు వేదికలో ముఖ్యఅతిథిగా హాజరైన నేలకొండపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని రైతు గుర్తింపు కార్డు కొరకు నమోదు చేయించుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు సౌమ్య, ప్రియాంక, రవీందర్, వంశీకృష్ణ, సాయిరాం ,సౌమ్య, నవీన్, రవికుమార్ రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లపై లొల్లి..!!

### జాబితాలో అనర్హులను ఎంపిక చేశారంటూ ధర్నా



**నేలకొండపల్లి, మే 5 ప్రజా జ్యోతి :** ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు ఎంపిక చేసిన అర్హుల జాబితాలపై మండల వ్యాప్తంగా అనేక గ్రామాలలో ఆందోళనలు మొదలయ్యాయి. అత్యంత నిరుపేదలకు ఇళ్ళులు మంజూరు కావలసి ఉండగా మొదటి ప్రాధాన్యతలో వ్యవసాయ భూమి తో పాటుగా ట్రాక్టర్లు ఉన్న వారిని ఇందిరమ్మ ఇళ్ల కమిటీ.. వారి యొక్క స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం అర్హులకు బదులుగా అనర్హులను ఎంపిక చేసారని ఆరోపిస్తున్నారు. సోమవారం నేలకొండపల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట చెన్నారం గ్రామానికి చెందిన అర్హత ఉండి కూడా ఇందిరమ్మ ఇల్లులు రానటువంటి వారు ధర్నా చేపట్టారు. మొదటి ప్రాధాన్యత జాబితాలో మా పేరు రాలేదంటూ 20 మంది వరకు ధర్నా లో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అత్యంత నిరుపేదలను మొదటి జాబితాలో ఇంటి కోసం ఎంపిక చేయాలని చెప్పిన స్థానిక కాంగ్రెస్ నాయకులు అవేవి తమకు పట్ట వన్నట్లు గా పొలాలు ట్రాక్టర్లు ఉండి తమకు ఎవరైతే అనుకూలం గా ఉంటారో వారినే అర్హులు గా ఎంపిక చేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడున్నటువంటి వారిలో కనీసం ఒక్కరికైనా సెంటు భూమి కూడా లేదని పూరి గుడిసెలు రేకుల ఇళ్లల్లో పట్టాలు కట్టుకొని అత్యంత దయనీయ పరిస్థితులలో మా బ్రతుకులు వెల్లదీస్తున్నామని వాపోయారు. అనర్హులను తొలగించి సెంటు భూమి లేనటువంటి మాకు వెంటనే ఇల్లులు కేటాయించాలని ఎంపీడీవో ని కలిసి వినతిపత్రం అందజేశారు.



# తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఎన్నిక

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఆదివారం స్థానిక రాష్ట్ర డ్రైవర్ల సంఘ ఎన్నికలు నిర్వహించడం జరిగినది.ఎన్నికల నిర్వహించుటకు ఎన్నికల అధికారిగా. అసిస్టెంట్ రిజిస్టర్ ఎలక్షన్ ఆఫీసర్ గా హీలావత్ అంజియా.. సంగారెడ్డి జిల్లా. నుంచి ఎన్నికలు నిర్వహించడం జరిగినది. ఎన్నికలలో ఎండి జాంగిర్‌లి అలీ నల్గొండ.సంగారెడ్డి నుంచి జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్ ఖమ్మం నుంచి . కె.వెంకటేశ్వర్లు నామినేషన్ వేయడం జరిగింది. నామినేషన్ అనంతరం వెంకటేశ్వర్లు మల్లేష్ గౌడ్ విత్ డ్రా.కావడం గా జరిగింది. రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎండి జహంగీర్ అలీ ని రాష్ట్ర ప్రభుత్వ డ్రైవర్ల. కేంద్ర సంఘం అధ్యక్షులుగా ఎన్నికగావడం జరిగినది. రాష్ట్ర అధ్యక్షులు ఎండి జాంగిర్ అలీ సోమవారం ఖమ్మంలో ఖమ్మం జిల్లా నాయకులు ఘనంగా సన్మానించడం జరిగినది. అనంతరం తెలంగాణ ప్రభుత్వం డ్రైవర్ల సంఘ భవనంలో మీడియా సమావేశము ఏర్పాటు చేయడం జరిగినది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డ్రైవర్ల కేంద్రం. సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన రాష్ట్ర కేంద్ర సంఘం ఎండి జహంగీర్ అలీ మాట్లాడుతూ ముందుగా ఖమ్మం జిల్లా డ్రైవర్ల అందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం నేను ఇక ముందు అన్ని జిల్లాల్లోని పర్యటించి ఎన్నికలు జరపడం జరుగుతుంది మరియు గతంలో కొన్ని జిల్లాలో జరిగిన అవకతవకలను, వారిపై క్రిమినల్ కేసులు గాని సివిల్ కేసులు కానీ వేస్తూ



వారి దగ్గర నుండి సంఘం డబ్బులు రికవరీ చేస్తూ వాళ్లపై కఠిన చర్యలు తీసుకోవడం పడుతుంది అని ఈ మీడియా సమావేశంలో తెలియజేయడం జరిగింది. ఈ మీడియా సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల కేంద్ర అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఎండి జహంగీర్ అలీ. ఖమ్మం జిల్లా నుంచి. జిల్లా అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు. హౌస్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ ఎండి సలీం. జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు దాసరి. జిల్లా వైస్ ప్రెసిడెంట్ లింగంపల్లి గంగన్న, జి నాగరాజు. టౌన్ అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి. జిల్లా ప్రచార కార్యదర్శి గొల్లపూడి సుధాకర్. కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ సెల్ టవర్ నిర్మాణాన్ని తక్షణమే ఆపాలి....

**ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఇండోస్ కార్పోరేట్ సంస్థ**

**సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు: చలమాల విఠల్ రావు**



**పెనుబల్లి, మే 05 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల పరిధిలోని లంకపల్లి గ్రామంలో పేద గిరిజన దళితులు నివాసం ఉంటున్న నివాస గృహాల మధ్యలో కార్పొరేట్ సంస్థ సెల్ టవర్ నిర్మాణం చేయటానికి ప్రయత్నం చేయటం పేద ప్రజల జీవితాలతో, పక్షాదుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్రావు అన్నారు. ప్రజల ప్రాణాలు కు హాని కలిగించే సెల్ టవర్ ను తక్షణమే నిలుపుదల చేయాలని సిపిఎం సంఘాల, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా, మరియు ప్రదర్శన నిర్వహించి తాసిల్దార్ గంటా ప్రతాప్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. తక్షణమే కాంట్రాక్టర్ తో మాట్లాడతామని, సెల్ టవర్ నిర్మాణాన్ని నిలుపుదల చేస్తామని, తహశీల్దార్ హామీ ఇవ్వడం జరిగిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, సిపిఎం మండల కమిటీ సభ్యుడు తడికమళ్ళ చిరంజీవి, సండే సత్యం, లంకపల్లి గ్రామ ప్రజానీకం ఎస్ కే కాసింబి, ఎస్.కె రాజి, ఎస్. కృష్ణ, ఎస్ కే దుర్గా బి, రాణి, కే నాగరత్నం, ఎస్ శేఖర్, మౌలాలి, కే నాగేశ్వరమ్మ, జాన్బి, సైదాబీ, మస్తాన్వలి, ఎస్కే అబ్దుల్లా, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిధిలో అక్రమంగా నివాసం ఉంటున్న పాకిస్తానీ బంగ్లాదేశీయులను వెంటనే పారద్రోలాలి

**పెనుబల్లి మండలం బిజెపి అధ్యక్షులు: బొర్రా నరసింహారావు**

**పెనుబల్లి, మే 05 (ప్రజాజ్యోతి):** భారతీయ జనతాపార్టీ పెనుబల్లి మండల శాఖ మండల అధ్యక్షులు బొర్రా నరసింహారావు అధ్యర్యంలో సోమవారం రాష్ట్ర పార్టీ మరియు జిల్లా పార్టీ అధ్యక్షుల ఆదేశానుసారం మండల పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నివాసం వుంటున్న రోహింగ్యాలను (పాకిస్తానీ మరియు బంగ్లాదేశ్ దేశస్తులు) లను గుర్తించి దేశ భద్రత దృష్ట్యా వారిని తక్షణమే దేశం విడిచి వెళ్లేలా చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల తహసీల్దార్, పోలీస్ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూధన్, జిల్లా కౌన్సిలర్ ఓరుగంటి రాము, ఎస్సి మోర్చా మండల అద్యక్షులు పేర్ల మహేష్, కోటా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# కూసుమంచిలో నేడు కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ సన్నాహక సమావేశం

**హాజరు కానున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఖమ్మంజిల్లా పీసీసీ అబ్జర్వర్ నాయిని, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల**

కూసుమంచి మే 5 ప్రజా జ్యోతి కాంగ్రెస్ పార్టీ సంస్థగత నిర్మాణంపై పాలేరు నియోజకవర్గ సన్నాహక సమావేశం కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఈనెల 6వ తేదీన మంగళవారం మధ్యాహ్నం 12గంటలకు జరగనున్నట్లు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా స్థానిక ఎమ్మెల్యే, తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, ఖమ్మంజిల్లా పీసీసీ అబ్జర్వర్ నాయిని రాజేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ హాజరవుతారని తెలిపారు. కావున ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మార్కెట్ కమిటీల, ఆత్మకమిటీ, సీడీసీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.



# కూసుమంచిలో కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ సన్నాహక సమావేశని విజయవంతం చేయండి

**నేలకొండపల్లి సి డి సి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి**

**కూసుమంచి, మే 5 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ సంస్థగత నిర్మాణంపై పాలేరు నియోజకవర్గ సన్నాహక సమావేశం కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఈనెల 6వ తేదీన మంగళవారం, మధ్యాహ్నం 12గంటలకు జరగనుంది. ఈ మేరకు నెలకొండపల్లి సి డి సి చైర్మన్ సూరి నారాయణరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా స్థానిక ఎమ్మెల్యే, తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, ఖమ్మంజిల్లా పీసీసీ అబ్జర్వర్ నాయిని రాజేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ హాజరవుతారని తెలిపారు. కావున ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మార్కెట్ కమిటీల, ఆత్మకమిటీ, సీడీసీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు అందరూ సకాలంలో పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.



# పోలీస్ రియల్ హీరో అవార్డుకు నరేష్ కుమార్




**సీఎం చేతుల మీదుగా అవార్డు తీసుకున్న పోలీస్ కానిస్టేబుల్ నరేష్.**

**సత్తుపల్లి, మే5 ప్రజా జ్యోతి :** ధైర్య సాహసాలకు మారుపేరు పోలీస్ అని, ఇటీవల ప్రకటించిన జి అవార్డ్స్ రియల్ హీరో పోలీస్ అవార్డుల ఎంపిక సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎం నరేష్ కుమార్ ఐడి పార్టీ విధులు నిర్వహిస్తున్నారు. అనేక సాహసాలు చేసి, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కేసులను,దొంగలను పట్టుకోవడం ఆయన ధైర్య సాహసాలకు ప్రభుత్వం మెచ్చి జి అవార్డు ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చేతి మీదిగా అవార్డు తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉంది అని, ఇంకా మరింత బాధ్యతను నాపై ఉంచారని, నాకు అన్ని విధాల సపోర్టుగా ఏసిపి రఘు,సీఐ కిరణ్, ఎస్సైల నుండి మంచి సపోర్ట్ గా, దొంగలను పట్టుకోవడం,వారి సూచనలు సలహాలు మేరకు సక్సెస్ ఫుల్ గా ఉన్నానని ఆనందం వ్యక్తం చేశారు. ఇలా సీఎం చేతుల మీదుగా అవార్డు రావడంతో స్థానిక ఏసిపి రఘు,సిఐ కిరణ్, ఎస్ ఐ లు,సిబ్బంది ఆయనను అభినందించారు.

# ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

**టేకులపల్లి మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల**

**పెనుబల్లి, మే 05 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల పరిధిలోని టేకులపల్లి మోడల్ స్కూల్ నందు 2025-26 విద్యాసంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సరం ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాలకు ఈనెల 5 నుంచి 20 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ టి బి రూపస్ ఆదివారం ఒక ప్రక టనలో తెలిపారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ ప్రతి గ్రూపులో 40 సీట్ల చొప్పున ఖాళీలున్నాయని, టెన్త్ పాసైన విద్యార్థులు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని సూచించారు. ఆసక్తి ఉన్న విద్యా ర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. హాస్టల్ సౌకర్యం కుడా ఉన్నదని తెలిపారు.

